ప్రజాశక్తి

ఆదివారం 4 ఫిబ్రవరి 2024 5 అనంతపురం





డివైఎఫ్ఐ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

దగా డీఎస్సీ వద్దు.. మెగా డీఎస్సీ కావాలి

◆ కలెక్టరేట్ ముట్టడిలో డివైఎఫ్ఐ నాయకులు, నిరుద్యోగులు

◆ ఉద్రిక్తతల నడుమ నాయకుల అరెస్టు

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

నాలుగున్నర సంవత్సరాలుగా అదిగో మెగా డీఎస్సీ అంటూ ఊరిస్తూ చివరకు మినీ డీఎస్సీ ప్రకటించిన ప్రభుత్వం నిరుద్యోగులను నయవంచన చేసిందని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన జి. రామన్న విమర్శించారు. దగా డీఎస్సీ వద్దని మెగా డీఎస్సీ కావాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం పట్టణంలోని టవర్‌క్లాక్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈసందర్భంగా పోలీసులకు, నాయకులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులను తోసుకుని కలెక్టరేట్ లోపలికి వెళ్లి అక్కడ బైటాయించారు. ఈ సందర్భంగా నాయకులు రామన్న మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ఊరిస్తూ కేవలం 6100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ఇప్పటికే మెగా డీఎస్సీ కోసం డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించిందని గుర్తు చేశారు. చివరకు మంత్రి బొత్స ఇల్లు ముట్టడి, చలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి తదితర ఆందోళనలు చేశామన్నారు. ఈ సందర్భంగానే వందలాది మంది పై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందే తప్ప మెగా డీఎస్సీ ప్రకటించలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్య ఇందులో చేర్చి పోస్టులు సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండేళ్ల అప్రెంటిష్ విధానాన్ని తీసుకురావడం అన్యాయమన్నారు. ఇది ఎప్పుడో రద్దు చేశారని తిరిగి అప్రెంటిష్ విధానాన్ని తీసుకోరావడం సరికాదని అన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులను, డివైఎఫ్ఐ నాయకులను అక్రమంగా చేయడం సరైంది కాదన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వై. బాలకృష్ణ మాట్లాడుతూ 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే 6100 పోస్టులు భర్తీ అనడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి10 లక్షల మంది అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ కోసం ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈసందర్భంగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముట్టడిలో నిరుద్యోగులు, డివైఎఫ్ఐ నాయకులు

ఎంపీ గారి ఉత్తర ప్రగల్భాలు

◆ కిసాన్ రైలుతో శాశ్వత పరిష్కారం చూపారట ..!

◆ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి నిధుల విడుదలకు కృషి చేశారట..!

◆ ఈ ఏడాది కేంద్రీయ విశ్వవిద్యాలయానికి బడ్జెట్‌లో నిధులు సున్నా

అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య ఈ ఐదేళ్లలో తాను సాధించిన గొప్పల గురించి తెలియజేస్తూ కరపత్రం విడుదల చేశారు. ఉత్తర పగల్బాలు పలుకుతూ ఇందులో పేర్కొన్న అంశాలు చూసి ఎంపీగారి గొప్పలు మామూలుగా లేవన్న అభిప్రాయాలు సర్వత్రా వినపడుతున్నాయి.కరపత్రంలో ఎంపీ పేర్కొన్న అంశాలు ఈ విధంగా ఉన్నాయి.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కిసాన్ రైల్ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఉద్యానవన రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలలో శాశ్వత పరిష్కారం చూపామని ఎంపీ తలారి రంగయ్య తాను విడుదల చేసిన కరపత్రంలో పేర్కొన్నారు. వాస్తవానికి కిసాన్ రైల్ 2020లో ప్రారంభమైంది. అయితే రెండు పర్యాయాలు వెళ్లిన తరువాత నుంచి కిసాన్ రైల్ ఆచూకి ఏదీ జిల్లాలో లేదు. అయితే దీని ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం ద్వారా శాశ్వత పరిష్కారం చూపానని అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య కరపత్రంలో పేర్కొనడం విడ్డూరంగా ఉంది. ఇక రెండోది కేంద్రీయ విశ్వవిద్యాలయానికి నిధులు సాధించానని చెప్పడం. కేంద్రీయ విశ్వవిద్యాలయం 2018లో ప్రారంభమైంది. అప్పటి నుంచి నిధులు కేటాయింపులు నామ మాత్రంగానే జరుగుతున్నాయి. 2024-25 సంవత్సరంలో నిధుల కేటాయింపులు చూస్తే సున్నాగా ఉన్నాయి. అయితే ఎంపీ మాత్రం నిధులు సాధించామని చెబుతున్నారు. విశ్వవిద్యాలయం ప్రారంభమైనప్పటి నుంచి చూస్తే 2023-24 సంవత్సరంలో ఒక్కటే రూ.112 కోట్లు నిధులు కేటాయించారు. అంతక మునుపు ఏడాది కేవలం రూ. 12 కోట్లే కేటాయించారు. ఇప్పటికీ శాశ్వత భవనాల నిర్మాణాలు పూర్తవలేదు. అద్దె క్యాంపస్‌ల్లోనే నడుస్తున్నాయి. కాని ఎంపీ మాత్రం నిధులు సాధించామని ప్రకటించుకోవడం చర్చనీయాంశమవుతోంది. మూడోది ప్రాజెక్టు అనంత. అనంతపురం జిల్లాకు శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టడంపై అయ్యప్పన్ కమిటీ నివేదిక ఆధారంగా ఎనిమిది వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టు అనంతను 2012లో రూపొందించారు. అప్పటి కేంద్రంలోని కాంగ్రెసు ప్రభుత్వం దీనికి ఆమోదం తెలిపింది. కార్యాలయం కూడా ప్రారంభించారు. అయితే 2014లో వచ్చిన బిజెపి ప్రభుత్వం దీన్ని అటకెక్కించింది. నిధులు ఇంత వరకు రాలేదు. అయితే ఈ అంశాన్ని తాను ప్రస్తావించినట్టు ఎంపీ చెబుతున్నారు. దీని వలన ఎలాంటి ప్రయోజనం జిల్లాకు చేకూరిందన్న దానిపై స్పష్టతలేదు. అసలు వెనుకబడిన జిల్లాలకు కేటాయిస్తామన్న విభజన హామీనే అమలు జరగలేదు. మూడు సంవత్సరాలు ఏడాదికి రూ.50 కోట్ల చొప్పున కేటాయించి తరువాత ఆపేసింది. ఈ నిధులు రాబట్టడంపై ఎటువంటి ప్రయత్నం చేసిన దాఖలాల్లేవు.

ఇక కేంద్ర రైల్వే బడ్జెట్‌లోనూ గుంతకల్లు డివిజన్‌కు పెద్దగా నిధుల కేటాయింపుల్లేవు. గడిచిన ఐదేళ్లలో కొత్త లైన్లు ఏవీ లేవు. ఉన్న లైన్ల ఆధునీకరణకే నిధులు అరకొర కేటాయింపులతోనే సరిపెడుతున్నారు. వీటి సాధనకు చేసిన కృషి ఏపాటితో కూడా తెలియదు. కాని ఎంపీ మాత్రం జిల్లాకు గొప్పగా సాధించినట్లు ప్రకటనలిచ్చుకోవడం చర్చనీయాంశమవుతోంది.



'అనంత'కు తాగునీటి గండం

మూడు మోటార్లలో పని చేస్తోంది ఒక్కటే.. అది కూడా మరమ్మతుకు గురయ్యే ప్రమాదం

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం నగరానికి తాగునీటి గండం పొంచి ఉంది. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు తాగునీరు అందించే పిఎబిఆర్ డ్యామ్‌లో మోటార్లు నాలుగింటిలో ఒక్కటి మాత్రమే పని చేస్తోంది. ఒకే మోటార్ గంటల తరబడి పని చేస్తే ఆ మోటారు కాలిపోయే ప్రమాదం పొంచి ఉంది. దీంతో రెండేసి గంటలపాటు నీటి పంపింగ్ చేపట్టి మరో రెండు గంటల పాటు నిలిపివేస్తున్నారు. ఈ లెక్కను చూస్తే నగరంలోని 12 ట్యాంకులు నిండటం గగణమే. అయితే నగరానికి పొంచి ఉన్న తాగునీటి గండం తప్పించేందుకు అధికారులు అనేక బాధలు పడుతున్నారు. కడప జిల్లాలోని గండికోట ప్రాజెక్టులో నిరుపయోగంగా ఉన్న మోటార్లను హుటాహుటిన తీసుకొచ్చి అమర్చి తాగునీటి గండం తప్పించాలని శ్రమిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో వేచి చూడాల్సింది. అలాగే ప్రస్తుతం వినియోగంలో ఉన్న మోటార్ ఏ క్షణమైనా ఇబ్బందికి గురి చేస్తే ప్రమాదం లేకపోలేదు. ఏదిఏమైనా నగర ప్రజలకు వేసవి కాలానికంటే ముందు దాహంతో అల్లాడే పరిస్థితి ఎదుర్కొనే పరిస్థితులు నెలకొన్నాయి.



వారం రోజులు నీటి సరఫరాకు అంతరాయం

నగర ప్రజలకు సరఫరా చేసే తాగునీరు మెయిన్ పంపింగ్ పిఎబిఆర్ డ్యామ్ వద్ద మోటార్స్ మరమ్మతుల కారణంగా వారంరోజుల పాటు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇన్‌ఛార్జి సూపరింటెండింగ్ ఇంజనీర్ రామ్మోహన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున నగర ప్రజలు ఈ విషయాన్ని గమణించి సహకరించాలని కోరారు.

తాగునీటి సరఫరా మోటార్లకు మరమ్మతులు చేయించాలి

నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, తక్షణమే మోటార్ పంపులు, పైపులు మరమ్మతులు చేయించాలని సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. నగర ప్రజలకు మంచినీటి కష్టాలు ఉత్పన్నమయ్యాయని తెలిపారు. కొరకొల్ల డ్యామ్ నుంచి ముద్దలాపురానికి పంపిణీ చేస్తున్న నీటి మోటార్లు చెడిపోయి ఆరు నెలలు కావస్తున్నా ఇంత వరకూ మరమ్మతులు చేయించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, అధికారులు స్పందించి పంప్ మోటార్లకు మరమ్మతులు చేయించి నీటి సరఫరాకు అంతరాయం రాకుండా చూడాలని కోరారు.

దోపిడీ ప్రభుత్వాలపై పోరాటం

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి-గుత్తి

కార్మికులు, కర్షకుల శ్రమను దోపిడీ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగిస్తామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని వసుధ ఫంక్షన్ హాల్‌లో సిఐటియు ఆ ధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు అవగాహన శిక్షణ తరగ తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తోం దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేందుకు పూనుకున్నాయన్నారు. కార్మికులు, కర్షకుల పక్షాన నిలిచేది సిఐటియు అని చెప్పారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా బిజెపి ప్రభుత్వం తెచ్చిన మూడు చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో రైతు సంఘాల ఆధ్వర్యంలో 375 రోజులు చేసిన ఉద్యమం ఇండియాలోనే గొప్పదన్నారు. ఉద్యమంలో 750 మంది ఉద్యమకారులు వీర మరణం పొందారని చెప్పారు. ఆ ఉద్యమానికి సిఐటియు అం డగా నిలిచిందన్నారు. రైతుల ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం తల వంచి పార్లమెంటులో మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. ఢిల్లీ ఉద్యమాన్ని కార్మికులు ఆదర్శంగా తీసుకొని పోరాటాలు సాగించాలన్నారు. 1972లో సిఐటియు ఏర్పడిందన్నారు. 1974లో గుత్తిలో రైల్వే లోకో పైలట్లు చేసిన సమ్మెలో సిఐటియు కీలకపాత్ర పోషించింద న్నారు. కార్మిక సంఘాల ఐక్యతే లక్ష్యంగా సిఐటియు పనిచేస్తో ందన్నారు. కార్మికుల ఐక్య పోరాటాలతో ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తే సమస్యల పరిష్కారం అవుతాయని చెప్పారు. అనంతరం కులం, మతం, ప్రభుత్వ శ్రమదోపిడి అనే అంశంపై కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప ప్రసంగించారు. అలాగే మున్సిపల్ కార్మికుల సమ్మె పోరాటాలు చర్చల సారాంశాలపై ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.మల్లేష్, వి.నిర్మల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కె.సూర్యనారాయణ, ఎన్. రామాంజనేయులు, ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాజా, రవిశంకర్, కోశాధికారి నక్కా శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ముగిసిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడాపోటీలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలు జిల్లాలో శనివారం విజయవంతంగా ముగిశాయి. ఇందులో భాగంగా నగరంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించి సచివాలయం, మండల, నియోజకవర్గస్థాయిలో ఐదు రకాల క్రీడా పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని 663 సచివాలయాల్లో 75,882 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోగా, 4,898 టీమ్లను ఏర్పాటు చేసి క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ లాంటి ఐదు రకాల క్రీడా పోటీలను ఉత్సాహంగా నిర్వహించినట్లు వివరించారు. 76 టీంలు జిల్లాస్థాయిలో పోటీపడగా 10 టీముల నుంచి 114 మంది క్రీడాకారులు జిల్లా నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఫిబ్రవరి 9 నుంచి 14వ తేదీ వరకూ విశాఖలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా అనంతపురం-శింగనమల జట్ల మధ్య నిర్వహించిన కబడ్డీ మ్యాచ్‌ను కలెక్టర్ వీక్షించారు. తర్వాత ఐదు రకాల క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఎల్‌డిఒలు ఓబుళమ్మ, శంకర్, మెప్మా పీడీ విజయలక్ష్మి, డిఎస్‌డిఒ నరసింహారెడ్డి, కబడ్డీ క్రీడాకారులు విశ్వనాథ్, రాజేశ్వరి, పిఇటి నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం కలెక్టరేట్ : నగరంలోని పాతూరులో ఉన్న లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యుల నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆలయ కార్యనిర్వహణాధికారిణి బి.సుధారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా నోటిఫికేషన్లను ఇప్పటికే దేవస్థానాల ముఖద్వారాలు, అనంతపురం తహశీల్దార్, ఈఓ, ఎంపిడిఓ కార్యాలయాలకు నోటీసు బోర్డులో పొందుపరిచినట్లు తెలిపారు. 30 సంవత్సరాలు పైబడిన వారు అర్హులు అన్నారు. ఆసక్తి ఉన్న వారు ఫిబ్రవరి 20వతేదీలోపు దరఖాస్తులను జిల్లా దేవాదాయ శాఖ అధికారి కార్యాలయంలో పంపాలని కోరారు.



భానుమూర్తికి నియామక పత్రం అందజేస్తున్న జెఎన్‌టియు విసి జివిఆర్. శ్రీనివాసరావు

ఏపీ ఈసెట్-2024 కన్వీనర్‌గా పిఆర్.భానుమూర్తి

ప్రజాశక్తి-అనంతపురం

ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఏపీఈసెట్-2024) కన్వీనర్‌గా అనంతపురం జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ ఆచార్యులు పిఆర్.భానుమూర్తిని నియమించారు. ఈ మేరకు జెఎన్‌టియు ఉపకులపతి జివిఆర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ సి.శశిధర్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. అనంతపురం జెఎన్‌టియు, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈసెట్ పరీక్షను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కన్వీనర్ భానుమూర్తి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎపి ఈసెట్ కన్వీనర్ బాధ్యత అప్పగించినందుకు జెఎన్‌టియు విసికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. అనంతరం భానుమూర్తికి రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వి.సత్యనారాయణ, సిబ్బంది అభినందనలు తెలిపారు.

రైతు వ్యతిరేక బడ్జెట్

బడ్జెట్ పత్రులు దహనం చేసి నిరసన

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ రైతాంగానికి వ్యతిరేకంగా ఉందని రైతుసంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లో దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతాంగానికి తీరని ద్రోహం చేసిందన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. గతంలో మూడు వ్యవసాయ నల్ల చట్టాల ద్వారా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పడానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఆందోళన జరిగిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. కనీసం మద్దతు ధరలు సీ2 ప్లస్ 50 శాతం ఇస్తామని మోడీ ప్రభుత్వం రాతపూర్వకంగా హామీ ఇచ్చినా ఇంతవరకూ అమలు చేయలేదన్నారు. కనీసం బడ్జెట్‌లో ఆ ప్రస్తావన చేయకుండా తీవ్రంగా రైతాంగాన్ని మోసగించడమేనన్నారు. బడ్జెట్‌ను నిరసిస్తూ ఈనెల 16న పెద్దఎత్తున జరగబోయే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కమిటీ సభ్యులు జయశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, పుల్లయ్య, నాగేశ్వర్‌రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న రైతుసంఘం నాయకులు

మెరుగైన న్యాక్ గ్రేడ్‌కు కృషి

అనంతపురం : ఉద్యోగుల సమిష్టి కృషితో జెఎన్‌టియుకు న్యాక్‌లో మంచి గ్రేడ్ వస్తుందని విసి జివిఆర్ శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక జెఎన్‌టియు మెకానికల్ సెమినార్ హాల్లో న్యాక్ మాక్ పీర్ కమిటీ రెండవ దఫా సందర్శన పూర్తయిన సందర్భంగా కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాక్ బృందం యూనివర్సిటీ, కళాశాలలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిందన్నారు. కావున ప్రతి ఉద్యోగి సహకారంతో మంచి గ్రేడ్ సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కమిటీ సభ్యులు టి.త్యాగరాజన్, ఎం.జి.సేతురామన్, ఎస్.ముత్తన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ సి.శశిధర్, డైరెక్టర్ జి.వి.సుబ్బారెడ్డి, యూనివర్సిటీ డైరెక్టర్లు వి.సుమలత, ఇ.కేశవరెడ్డి, కిరణ్మయి, సి.శోభాబిందు, పద్మ సువర్ణ, ఎ.సురేష్‌బాబు, బి.ఈశ్వర్‌రెడ్డి, ఎన్.విశాల్లి, పి.సుజాత, వి.చిత్ర, అనంతపురం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.వి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ ఇ.అరుణకాంతి, తదితరులు పాల్గొన్నారు.

గుప్తనిధుల తవ్వకాల ముఠా అరెస్టు

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న యాడికి పోలీసులు

4 ద్విచక్రవాహనాలు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం

ప్రజాశక్తి - అనంతపురం

గుప్తనిధుల తవ్వకాల ముఠాను తాడిపత్రి డీఎస్పీ గంగయ్య పర్యవేక్షణలో సి.ఐ నాగార్జునరెడ్డి, ఆయన బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. ఈ మేరకు ఎస్పీ ఆదేశాల మేరకు తాడిపత్రి డీఎస్పీ గంగయ్య శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుప్తనిధుల ముఠా అరెస్టు వివరాలను వెల్లడించారు.

యాడికి మండలం బోయరెడ్డిపల్లికి చెందిన కొట్టం హరి, కొట్టం పవన్‌కుమార్, చింతకాయల నాగేష్, చింతకాయల శ్రీరాములు, చింతకాయల శివ గంగ రాజు, చింతకాయల రామచంద్ర, చింతకాయల పెద్దయ్య, కొట్టం సురేంద్ర, పడమల ఓబులేసు వీరంతా సమీప బంధువులు. వీరు మూఢనమ్మకాలను అనుసరించి ఈ 9 మంది నిందితుల్లో ఒకరైన చింతకాయల శివగంగరాజు మాటలు నమ్మారు. యాడికి మండలం, గుడిపాడు గ్రామ కొండల్లోని కంబగిరి స్వామి గుడి సమీపంలో గుప్త నిధులు ఉన్నాయని భావించి వీరంతా అక్కడికి శనివారం రాత్రి వెళ్లారు. వెంట తీసికెళ్లిన పని ముట్లు ద్వారా గుడి సమీపంలో తవ్వకాలు చేపట్టారు. ఈవిషయం యాడికి సిఐ నాగార్జునరెడ్డి దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందించిన సిఐ నాగార్జునరెడ్డి ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు తాడిపత్రి డీఎస్పీ సీఎం గంగయ్య పర్యవేక్షణలో తన బృందంతో వెళ్లి రెడ్ హ్యాండెడ్‌గా నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గుప్తనిధుల ముఠాను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న పోలీసులను ఎస్పీ ఈసందర్భంగా అభినందించారు.



అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, సిఐ

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-రాయదుర్గం

త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఆస్సెట్ సిఇఒ కరుణకుమారి శనివారం పరిశీలించారు. ఇందులో భాగంగా పట్టణంలోని బాలగంగాధర తిలక్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, దుర్గాదేవి మహిళా సమాఖ్య భవనం, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వసతులను పరిశీలించారు. ముఖ్యంగా తాగునీరు, వికలాంగులు పోలింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించేందుకు అవసరమైన ర్యాంపు, మూత్రశాలలు మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, ఫర్నీచర్ సౌకర్యాలను పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సుజాత, డిప్యూటీ తహశీల్దార్ సురేష్‌బాబు, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌బాబు, సెక్టోలర్ ఆఫీసర్లు హరి, సూపర్‌వైజర్లు, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

ఉరవకొండ : వజ్రకరూరు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మండలంలోని పిసి.కొత్తకోట, పిసి.ప్యాపిలి, రాగులపాడు, పందికుంట, తట్రకల్లు, గంజికుంట, వజ్రకరూరు, కొనకొండ్ల, గూళ్లపాళ్యం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన వసతుల కల్పనపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.



గుత్తిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గుత్తి : మండలంలోని వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ బి.భారతి శనివారం పరిశీలించారు. ఎన్నికల నేపథ్యంలో అబ్బేదొడ్డి, అనగానిదొడ్డి, బ్రాహ్మణపల్లి, ఈశ్వరపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాల కోసం ఏర్పాటు చేసిన గదులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సందీప్, విఆర్ఓ రంగయ్య, వీఆర్ఏలు పాల్గొన్నారు.

సాఫీగా మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల అధ్యక్షులు నాగేశ్వరరావు అధ్యక్షతన ఎంపిడిఒ ఎసి రాముడు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. ముందుగా బండపల్లి ఎంపిటిసి శంకర్‌యాదవ్ మాట్లాడుతూ గత సమావేశంలో తెలిపిన సమస్యలు ఎంతవరకూ పరిష్కారమయ్యాయని అధికారులను ప్రశ్నించగా స్పందించిన ఎఇ సంబంధిత అధికారులను అడిగి చెబుతామని తెలిపారు. అనంతరం వివిధ శాఖల అధికారులు మూడు నెలల కాలంలో వారి శాఖలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపిలు వెంకటలక్ష్మి, మల్లేశ్వరయ్య, కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఉమాదేవి, సీనియర్ అసిస్టెంట్ నూరు మొహమ్మద్, వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి, ఎపిఒలు ఎర్రమ్మ, రమేష్, రామారావు, వెలుగు సీసీ రామకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నేత సత్యనారాయణరెడ్డి

బదిలీ ఎంపిడిఒకు సన్మానం

బదిలీపై వెళ్తున్న ఎంపిడిఒ దివాకర్‌ను ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ దివాకర్ దాదాపు ఏడు నెలల సుదీర్ఘకాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించారన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగేశ్వరరావు, జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపిడిఒ రాముడు, విద్యాధికారి కృష్ణయ్య, వైస్ ఎంపిపిలు వెంకటలక్ష్మి, మల్లేశ్వరయ్య, ఇఒఆర్‌డి శైలజారాణి, ఎఇ ఉమాదేవి, నాయకులు రామాంజనేయులు, శంకర్‌యాదవ్, కాటమయ్య, పద్మాకర్‌రెడ్డి, రమాదేవి, లక్ష్మీదేవి, కుళ్లాయిరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, అమీర్, జిలాన్‌బాషా, రవీంద్రనాథ్‌రెడ్డి, శివయ్య, గోపాల్, భాస్కర్‌నాయుడు, చౌరెడ్డి, భాస్కర్‌రెడ్డిపాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే రైల్వేబ్రిడ్జిపై రాద్ధాంతం

ప్రజాశక్తి-గుంతకల్లు

నాలుగున్నరేళ్లలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం ధర్మవరం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పట్టణంలోని ధర్మవరం రైల్వే లెవెల్ క్రాసింగ్ స్థానంలో ప్రజల సౌకర్యార్థం అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం రైల్వేబోర్డు అధికారులతో పలుమార్లు చర్చలు జరిపి సాధించినట్లు తెలిపారు. ఇది జీర్ణించుకోలేక టిడిపి, సిపిఐ ముఖ్య నేతలు ఆ బ్రిడ్జి నిర్మాణం ఎత్తు పెంచాలని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. అంతేగాకుండా తానే పాలిటెక్నిక్ కళాశాల కూడా సాధించానని గుర్తు చేశారు. 30ఏళ్లు నుంచి సమస్యగా ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్‌బ్యాంకును ఏర్పాటు చేశామన్నారు. దీనికితోడు గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రూపరేఖలు మార్చామన్నారు. వీటితోపాటు అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇవన్నీ గమనించి వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ జింకల రామాంజనేయులు, వైసిపి పట్టణ అధ్యక్షులు సుంకప్ప, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎస్‌విఆర్ మోహన్, సింగిల్‌విండో అధ్యక్షులు సుంకిరెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్, లింగన్న, మైనార్టీ నాయకులు నూర్ నిజామీ, వార్డు ఇన్‌ఛార్జిలు మార్కెట్ వెంకటేష్, బ్రహ్మ, వీరేష్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

బళ్లారి స్టేషన్‌లో ఆగని కారటిగి, షిరిడీ రైళ్లు

రాయదుర్గం : ట్రైన్ నెంబర్ 16545/16546 యశ్వంతపూర్–కారటిగి, ట్రైన్ నెంబర్ 16217/16218 మైసూరు–సాయినగర్ షిరిడీ రైళ్లు జూలై నెలాఖరు వరకూ బళ్లారి రైల్వేజంక్షన్‌లో ఆగవని నైరుతి రైల్వే అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ బిఎల్ శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమృత్ స్టేషన్ పథకం కింద బళ్లారి రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం

నార్పల : మండలంలోని గూగూడు గ్రామంలో ఏర్పాటు చేయనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ రూ.10వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఈశ్వర్, బాబురావు, సాకే మురళీకృష్ణ, గంజికుంట రామకృష్ణ, ఎర్రిస్వామి, విగ్రహ కమిటీ సభ్యులు దేవేంద్ర, సాయి, అయ్యప్ప, సన్నీ రాజు, కుళ్లాయప్ప, రాజశేఖర్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోకు సన్మానం

పెద్దవడుగూరు : ఉత్తమ అవార్డు అందుకున్న మండలంలోని చిట్టూరు వీఆర్వో నిరంజన్‌రెడ్డి శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ వెంకటేశ్వరమ్మ, వీఆర్వోల సంఘం నాయకులు రామేశ్వరరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీపతి, కుళ్లాయిస్వామి, రామచంద్రారెడ్డి, అంజి, రామకృష్ణ, సుంకన్న, వేణుగోపాల్ రెడ్డి, సోమశేఖర, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికె ఉద్యోగికి నివాళి

అనంతపురం కలెక్టరేట్ : బాపట్ల జిల్లా చావలిలో బలవర్మనం పొందిన ఆర్‌బికె ఉద్యోగి పూజిత మృతికి జిల్లా కేంద్రంలో రైతు బజార్ కృషి విజ్ఞాన కేంద్రం వద్ద గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు సిఐటియు, ఎఐటియుసి నాయకులు చిత్రపటానికి పూలమాలసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు లక్ష్మీనారాయణ, నరసింహులు, సిఐటియు నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, వెంకట్‌నారాయణ, ముత్తుజ, నాయకులు రాజేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జన-ధన బలం మధ్య పోటీ

మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-డి.హీరేహాల్

త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికలు జన బలం, ధన బలం మధ్య పోటీ జరగనుందని మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని ఓబుళాపురం గ్రామంలో 'మన కోసం మన శీనన్న' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఓబుళాపురం చెక్‌పోస్ట్ నుంచి ఓబుళాపురం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టిడిపి జనాన్ని నమ్ముకుని రాజకీయం చేస్తుంటే.. వైసీపీ మాత్రం ధనాన్ని నమ్ముకుని రాజకీయం చేస్తోందని విమర్శించారు. ఈ పోటీలో కచ్చితంగా జనమే గెలుస్తారన్నారన్నారు. కోట్లు కుమ్మరించినా ప్రజాభిప్రాయాన్ని మార్చలేరన్నారు. గత ఎన్నికల్లో ఓబుతాపురం గ్రామంలో టిడిపికి భారీ మెజార్టీ ఇచ్చారని, ఇక వచ్చే ఎన్నికల్లో 'వార్ వన్ సైడ్' అవుతుందన్నారు. ప్రజలకు మంచి చేయడమే టిడిపి జెండా.. అజెండా అన్నారు. ఎక్కడ ధనం ఉంటే అక్కడ వైసిపి నాయకులు గద్దలా వాలిపోతారని విమర్శించారు. ప్రజలనుగానీ, ప్రజా సమస్యలనుగానీ ఏ రోజూ పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. అనంతరం గ్రామంలోని 9, 10వ వార్డులకు చెందిన దాదాపు 150 కుటుంబాలు బసవరాజు మహేష్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా వారికి కాలవ శ్రీనివాసులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నాగలి రాజు, మోహన్‌రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి మంజునాథ్‌గౌడ, అడ్వకేట్ పంపాపతి, రాజు, సోమన్న గౌడ, ఎంపిటిసి మొండి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు

లబ్ధిదారులే క్యాంపెయినర్లుగా మారాలి

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరూ క్యాంపెయినర్లుగా మారాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నగర సమీపంలోని ఎ.నారాయణపురంలో వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా అనంతపురం రూరల్, రాజీవ్ కాలనీ, రుద్రంపేట, ఎ.నారాయణపురం పంచాయతీలకు సంబంధించి స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు రూ.5.14 కోట్ల మెగాచెక్కును అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో 2019 ఎన్నికల్లో 151 స్థానాల్లో వైసీపీ విజయం సాధించిందని, ఇందులో మహిళల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. చంద్రబాబు పాలనలో మహిళలు అడుగడుగునా మోసానికి గురయ్యారని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు విడతల్లో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద అనంతపురం నియోజకవర్గంలోనే 101 కోట్ల లబ్ధి చేకూర్చామన్నారు. వీటితోపాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. అంతకుముందు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి, సీఎం జగన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్మన్ ఫయాజ్, జెడ్పీటీసీ జూటూరు చంద్ర, ఎంపిపి వరలక్ష్మి, సర్పంచులు ఆశాబీ, ఉదయ్, ఎంపిటిసిలు సంధ్య, ఆశాజ్యోతి, నాగేంద్ర, మహబూబ్‌జాన్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా, నగర అధ్యక్షురాళ్లు శ్రీదేవి, కృష్ణవేణి, వైసీపీ రూరల్ క్లస్టర్ కన్వీనర్ హుస్సేన్, నాయకులు ఉమ్మడి జగన్‌మోహన్‌రెడ్డి, మల్లెల వేణుగోపాల్, సత్తెన్న, హాజీవలి, జాఫర్‌వలి, నాగార్జున, పురుషోత్తంరెడ్డి, విజయ్, రామాంజులరెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా ఉత్సవాల్లో ఎమ్మెల్యే 'అనంత'



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

డి.హీరేహాల్ ఎంపిడిఒగా జి.రఘునాథ్

డి.హీరేహాల్ : మండల ఎంపిడిఒగా జి.రఘునాథ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న భాస్కర్‌బాబును విడపనకల్‌కు బదిలీ చేయగా ఆయన స్థానంలో రఘునాథను మండలానికి బదిలీ చేయడంతో బాధ్యతలు స్వీకరించారు.

6న సర్పంచుల అసెంబ్లీ ముట్టడి

శింగనమల : అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఈనెల 6న నిర్వహించనున్న సర్పంచుల చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 12,918 గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.8,629 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిన దొంగిలించిందన్నారు. వెంటనే ఆయా నిధులను సర్పంచుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి సర్పంచులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రైతులు, ఖాతాదారుల సేవలో ఎడిసిసి

బ్యాంకు ఛైర్‌పర్సన్ ఎం.లిఖిత

అనంతపురం : రైతాంగానికి సేవలో భాగంగా వ్యవసాయ వ్యవసాయేతర స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నట్లు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్‌పర్సన్ ఎం.లిఖిత తెలిపారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు స్థాపించి 105 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 106వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శనివారం స్థానిక కార్యాలయంలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుంటూ అంచలంచలుగా ప్రగతిని సాధిస్తూ జిల్లాలోని రైతాంగానికి పరపతి, బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు జనార్దన్‌రెడ్డి, సీఈఓ రాంప్రసాద్, జిఎం కె.సురేఖారాణి, డిజిఎం సుఖదేవ్‌బాబు, నాబార్డ్ డిడియం అనురాధ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత చిరునామాలు వెల్లడించడం నేరం

ప్రజాశక్తి-ఉరవకొండ

సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారుల వ్యక్తిగత చిరునామాలు వెల్లడించడం చట్టరీత్యా నేరమని హైకోర్టు అడ్వకేట్ కోరి చంద్రశేఖర్ అన్నారు. శనివారం సమాచార హక్కు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం–2005 ద్వారా ఎవరైనా స్కూళ్లు, కళాశాలలు, ఎంపిడిఒ, తహశీల్దార్ సబ్‌రిజిస్ట్రార్ లాంటి వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను గోప్యంగా ఉంచాలన్నారు. అలాకాకుండా రాజకీయ నాయకులకు దరఖాస్తు సంబంధం లేని ప్రభుత్వ వ్యవస్థలకుగానీ, బాహ్య ప్రపంచంలో ఉన్న ఎంతటి స్థాయిలో ఉన్నవారికిగానీ చేరవేయడం చట్ట రీత్యా నేరమన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం వివరాలు వెల్లడించిన వారిపై చర్యలు తీసుకోవచ్చని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జి.వన్నూరుసాబ్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కె.కృష్ణప్ప, ఎన్.వెంకటస్వామి, ఎ.వీరన్న, ఎన్.నారాయణ, ఎం.ఎర్రిస్వామి, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

గెలుపే శ్వాసగా ముందుకెళ్దాం : జనసేన

ప్రజాశక్తి-అనంతపురం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే శ్వాసగా పనిచేసి జనసేన జెండా ఎగుర వేద్దామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో నారాయణపురం, రాజీవ్‌కాలనీ పంచాయతీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. చిత్తశుద్ధి, అకుంఠిత దీక్ష, నిబద్ధత కలిగిన జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆశయాలు, జనసేన గెలిస్తే ప్రజలకు జరిగే మేలును వివరించాలన్నారు. అంతేగాకుండా అన్ని సమయాల్లో మీకు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా కార్యదర్శులు సంజీవరాయుడు, రాపా ధనుంజయ్, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర కార్యదర్శులు లాల్‌స్వామి, వల్లంశెట్టి వెంకటరమణ, వీరమహిళ అనసూయ, నాయకులు చిరు, బళ్లారి అనిల్, నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ హత్య బాధాకరం

ప్రజాశక్తి-పుట్లూరు

విశాఖపట్నం జిల్లాలో తహశీల్దార్‌గా పనిచేస్తున్న రమణయ్య హత్య బాధాకరమని డిటి మల్లేష్‌ప్రసాద్ అన్నారు. తహశీల్దార్ హత్యను నిరసిస్తూ శనివారం స్థానిక కార్యాలయం ముందు సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహశీల్దార్‌ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఈసారీ నిరాశే....

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



దేశంలోనే అత్యల్ప వర్షపాతం కలిగిన రెండో జిల్లాగా ఉమ్మడి అనంతపురం జిల్లా ఉంది. జైసల్మీర్ తరువాత అత్యల్ప వర్షపాతం కలిగిన ఈ ప్రాంతాభివృద్ధిపై కేంద్రంలోని బిజెపి సవతి తల్లి ప్రేమనే కనబరుస్తోంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. రాష్ట్ర విభజన సమయంలోనూ ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడమే కాకుండా పన్ను రాయితీలు కూడా ఇవ్వాలని 2014లో బిజెపి అధికారంలోకి రాకముందు ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ ప్రాంతాల్లో పర్యటించి అనేక సభలు సైతం పెట్టారు. అయితే అధికారంలోకి వచ్చాక మాత్రం ఇప్పటికీ ఈ ప్రాంతాభివృద్ధిపై ప్రత్యేకంగా చర్యలేవి ఉండటం లేదు. 2024–25 సంవత్సరానికి ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లోనూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్రస్థావనే కనిపించలేదు. వామపక్షాలు, ఇతర అభివృద్ధిని కాంక్షించే వారందరూ రాయలసీమకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీనివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా బిజెపి నాయకులు కూడా రాయలసీమ డిక్లరేషన్ అని ఒక సదస్సును పెట్టి ఈ ప్రాంతాభివృద్ధి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. కానీ కేంద్రంలో అధికారంలోనున్న ఆ పార్టీకి ఈ డిక్లరేషన్‌పై స్పందన లేకపోవడం గమనార్హం. ఇది ఇలాగుంటే ఈ బడ్జెట్‌లో కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఒక్కపైసా నిధులు కేటాయించకపోవడం గమనార్హం. గత ఏడాది నిధులతో ప్రారంభమైన భవనాలతోనే సరిపెట్టేలాగా కనిపిస్తోంది. దీనిపై అధికార వైసిపి నాయకులుగానీ, ఇటు ప్రతిపక్ష టిడిపి నాయకులుగానీ ఎవరూ పల్లెత్తుమాట అనకపోవడం శోచనీయం. కేంద్రం రాష్ట్రానికి, వెనుకబడిన జిల్లాలకు అన్యాయం చేస్తున్నా ఈ సమస్యలను లేవనెత్తే ప్రయత్నం చేయడం లేదు. ఈ ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న పార్లమెంటు సభ్యులు సైతం నోరు మెదపటం లేదు. పైగా తాము కిసాన్ రైళ్లను సాధించామని జబ్బలు చరుచుకుంటున్నారు. వాస్తవానికి ఉమ్మడి జిల్లా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్న అభిప్రాయం జిల్లావాసుల్లో ఉంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై కేంద్రం శీతకన్ను వవహించిందన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లోనూ ఏ ఒక్క కొత్త ప్రాజెక్టునుగానీ, కనీసం రైల్వే లైన్‌గానీ కొత్తది రాలేదు. ఉన్న వాటికే నిధులు అరకొరగా కేటాయించారు. ఉపాధి హామీనికి నిధులు సైతం తగ్గించడంతో కరువు నెలకొన్న సమయంలో ఇప్పుడు వలసలు సైతం పెరుగుతున్నాయి. ఈ వచ్చే మాసానికి ఇవి మరింత పెరగనున్నాయి. కరువు సమయంలో వలస నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న అంశాలు కూడా బడ్జెట్‌లో లేవు. ఇప్పటికే కేంద్ర కరువు బృందాలు జిల్లాలో పర్యటించి వెళ్లాయి. అయితే ఇంత వరకూ సాయం మాత్రం ప్రకటించలేదు. పంటనష్టపోయి రైతులు సైతం కరువు సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. బడ్జెట్ సమయంలోనైనా ఈ అంశాలు ప్రస్తావనకు వస్తాయనుకుంటే అవేవి లేకుండా ఉన్నాయి. కేంద్ర బడ్జెట్ మొత్తం సంపన్నులు, కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగానే ఉన్నాయన్న విమర్శలున్నాయి. ఇక రాష్ట్ర బడ్జెట్‌లో కూడా వచ్చే వారం రానుంది. ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వమైనా ఈ ప్రాంతానికి కేటాయింపులు చేస్తుందా లేక కేంద్రం బాటలోనే పయనిస్తుందా అన్నది చూడాల్సి ఉంది.

నేరాలు ఘోరాలు

మహిళ దారుణహత్య



మృతిచెందిన లక్ష్మీనారాయణమ్మ

నార్పల : మండల పరిధిలోని బి.పప్పూరు గ్రామానికి చెందిన రంగప్పనాయుడు భార్య నెట్టెం లక్ష్మీనారాయణమ్మ (52) దారుణహత్యకు గురయ్యాడు. వివరాలోకి వెళ్తే... లక్ష్మీనారాయణమ్మ ఈనెల 1వ తేదీన చింతకాయలు కోసేందుకు తోట వద్దకు వెళ్లింది. అప్పటి నుంచి కనిపించలేదు. బంధువులు ఎక్కడ వెతికినా కలిపించలేదు. ఈనేపథ్యంలో శనివారం పొలం పక్కనే ఉన్న అరటి తోటలో గాయాలతో లక్ష్మీనారాయణమ్మ మృతదేహం కనిపించింది. ఆనవాళ్లను బట్టి చూస్తే గుర్తు తెలియని వ్యక్తులు బండరాళ్లతో మోదీ చంపి బంగారు గొలుసు, చెవి కమ్మలు లాక్కొని పూడ్చి వేసినట్లు అర్థం అవుతోంది. విషయం తెలుసుకున్న డీఎస్పీ వీరశివారెడ్డి, సిఐ శ్రీధర్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్యపై పలు కోణాల్లో విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి భర్త మూడేళ్ల క్రితం మృతిచెందాడు. ఆమెకు పిల్లలు ఎవరూ లేరు. బంగారం కోసమే హత్య చేసినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

దుకాణంలో చోరీ

గుత్తి : మండలంలోని కరిడికొండ గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన ఉన్న పంచర్ దుకాణంలో చోరీ జరిగింది. బాధితుడు షబ్బీర్ తెలిపిన వివరాల మేరకు.. గ్రామ శివారులో 44వ జాతీయ రహదారి పక్కన షబ్బీర్ నిర్వహిస్తున్న పంచర్ దుకాణంలో రెండు రోజుల క్రితం గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు చొరబడి వస్తువులను అపహరించారు. పంచర్ వేసే జాకీలు, ఇతర వస్తువులు కనిపించకపోవడంతో శనివారం ఉదయం అతడు సీసీ పుటేజీలను పరిశీలించాడు. ఇద్దరు వ్యక్తులు దుకాణంలోకి వచ్చి ఎత్తుకెళ్లిన దృశ్యాలు రికార్డు అయ్యాయి. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ పుటేజ్ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

విద్యుదాఘాతంతో రైల్వే ఉద్యోగికి గాయాలు

గుత్తి : మండలంలోని లచ్చానుపల్లి గ్రామ శివారులో లింగాల పంపుహౌస్ వద్ద విధి నిర్వహణలో ఉన్న రైల్వే ఉద్యోగి ఎస్.షేక్షావలి విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. రైల్వే వర్గాలు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన షేక్షావలి గుత్తి ఆర్ఎస్ లోని రైల్వే ఎలక్ట్రికల్ భాగంలో టెక్నీషియన్–1గా విధులు నిర్వహించేవాడు. విధి నిర్వహణలో భాగంగా లచ్చానుపల్లి గ్రామ శివారులో ఉన్న లింగాల పంప్‌హౌస్‌కు శుక్రవారం రాత్రి వెళ్లాడు. అయితే గుత్తి రైల్వే జంక్షన్‌కు నీటిని సరఫరా చేసేందుకు మోటార్‌ను ఆన్ చేయగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు చేసేందుకు నిచ్చెన వేసుకుని పైకి ఎక్కి మరమ్మతులు చేస్తూ విద్యుత్ షాక్ గురై పై నుంచి కిందకు పడ్డాడు. గమనించిన తోటి సిబ్బంది వెంటనే రైల్వే ఎలక్ట్రికల్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. తర్వాత రైల్వే ఉన్నతాధికారులు గుంతకల్లు నుంచి హుటాహుటిని వైద్యబృందంతో కలిసి అక్కడికి చేరుకుని బాధితుడిని అనంతపురం ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు.

మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

బెలుగుప్ప : పండ్ల తోటల సాగుచేసిన రైతులు మెళకువలు పాటిస్తే అధిక దిగబడులు సాధించవచ్చని కెవికె ఆర్టికల్స్ శాస్త్రవేత్త వి.యుగంధర్ సూచించారు. శనివారం మండల పరిధిలోని అంకంపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన మామిడి తోటలను ఉద్యానవన శాఖ అధికారి కృష్ణతేజతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా మామిడి తోటల్లో పూతకు ముందు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, కలుపు నివారించుకోవడం, ఈగ రాకుండా నివారణ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్టు చుట్టూ బేసింగ్స్ చేసుకుని వేప పిండి చెట్టుకు కిలో లెక్కన వేసుకోవాలన్నారు. క్లోరిపైరిపాస్ పొడిమందును ఒక్కో చెట్టుకు పొదల్లో చల్లుకుని భూమిలో కలియబెట్టాలన్నారు. తోటల్లో ఎలాంటి ఎండుకొమ్మలు, ఎండు పుల్లలు లేకుండా కత్తిరించుకోవాలన్నారు. గుడు పురుగు గూళ్లు ఉన్నట్లయితే చదరగొట్టాలన్నారు. పూత అంతా ఒకటే సారి రావడానికి 10 గ్రా. 13.0.45 / 5 గ్రా. ఫార్ములా 4 లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఆయా చర్యలు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అధికారులకు శిక్షణ

బెలుగుప్ప : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల వరకూ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అధికారులకు శనివారం మండల స్థాయి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సుబ్బరాజు గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించేందుకు ఎలా కృషి చేయాలనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ఉరవకొండ : ప్రమాదాల నివారణకు వాహనదారులందరూ తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఆర్‌డిఒ సురేష్‌నాయుడు, గుంతకల్లు ఎంవిఐ రాజబాబు సూచించారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలతో రోజుకు 1.50 లక్షల మంది మృత్యువాత పడుతూ, 6 లక్షల మంది క్షతగాత్రులు అవుతున్నారన్నారు. నిమిషానికి ఒకరు ప్రమాదంలో చనిపోతున్నారన్నారు. డ్రైవర్ల నిర్లక్ష్యంతోనే సుమారు 90 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. వీటిని నివారించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా ఎవరూ వాహనాలు నడపొద్దన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ తిమ్మప్ప, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, అన్వర్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బదిలీలను ఆపాలి

అనంతపురం క్రైం : సుజలాన్ కంపెనీలో పని చేస్తున్న వారిని అక్రమంగా గుజరాత్‌కు బదిలీ చేయడాన్ని వెంటనే ఆపాలని కంపెనీ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నిరసన దీక్ష చేపట్టారు. వివరాల మేరకు ఉరవకొండ సుజలాన్ విండ్ పవర్‌లో పని చేస్తున్న 30 మంది ఉద్యోగులను ఉన్నఫళంగా గుజరాత్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. తమకు ఇచ్చే రూ.18 వేల జీతం లో గుజరాత్ కు వెళ్లి ఎలా పని చేయాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా కంపెనీ ప్రతినిధులు స్పందించి తమను యథాతథంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

'సిద్ధం' సభను విజయవంతం చేయండి

శింగనమల : ఈనెల 10న అనంతపురంలో సిఎం జగన్ నిర్వహించనున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని రామాలయం ఆలయంలో వైసిపి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ దీవెనలతో నియోజకవర్గ సమన్వయకర్తగా ఎం.వీరాంజనేయులు నియమితులయ్యారన్నారు. రానున్న ఎన్నికల్లో వీరాంజనేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, బొమ్మన భాస్కర్‌రెడ్డి, బొమ్మన గోపాల్‌రెడ్డి, కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కోరే రాముడు, ఎంపిపి యోగేశ్వరి, శివ, చలపతి, నారాయణరెడ్డి, నిదనవాడ రామాంజనేయులు, ఎన్‌వి.నారాయణ, చెన్నకేశవులు, మల్లికార్జున్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి బుద్ధి చెప్పాలి

పామిడి : రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని 15వ వార్డులో 'బాబు షూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ప్రథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో ప్రజలు, మహిళలకు రక్షణ కరువైందన్నారు. ప్రజలకు మంచి భవిష్యత్తు కావాలంటే టిడిపి రావాల్సిందే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మ మోహనకృష్ణ, పత్రా సీనా, చీమల రాము, హోన్నూర్‌వలి, యుగంధర్, మస్తాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.